# స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్

## ఆంధ్రప్రదేశ్

**Rc. No. 202/R&T/Rect.2/2016** **తేదీ : 22-07-2016**

1. స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, ఆంధ్రప్రదేశ్ (ఇక మీదట SLPRB (యస్.ఎల్.పి.ఆర్.బి) గా పేర్కొనడం జరుగుతుంది) కింది పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తోంది. **ఆన్‌లైన్** ద్వారా ధరఖాస్తులు చేసేవారు వెబ్‌సైటులో (recruitment.appolice.gov.in)సూచించబడిన ప్రొఫార్మాలో మాత్రమే ధరఖాస్తులు చేయవలసి ఉంటుంది. **తేదీ 03-08-2016 ఉదయం 10 గం. నుంచి 14-09-2016 సాయంత్రం 5గం. వరకు ధరఖాస్తులు చేయవచ్చు.** ఇక్కడ సూచించబడిన వెకేన్సీలు ప్రొవిజనల్ మాత్రమే. తర్వాత ఎలాంటి ముందస్తు సూచన లేకుండా మార్పులు జరగవచ్చును. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో రిక్రూట్‌మెంటుకు సంబంధించి ఏ విషయంలో అయినా మాడిఫికేషన్లను నోటిఫై చేసే హక్కు SLPRB, A.P.కు ఉంది.

| క్రమ సంఖ్య | పోస్ట్‌కోడ్ | పోస్టు పేరు | ఖాళీలు |
|---|---|---|---|
| 01. | 21 | స్టయిపెండరీ కెడెట్ ట్రయినీ (యస్.సీ.టి) పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్/ పురుషులు, స్త్రీలు), పోలీసు విభాగంలో | 3216 |
| 02 | 22 | స్టయిపెండరీ కెడెట్ ట్రయినీ (యస్.సీ.టి) పోలీస్ కానిస్టేబుల్స్ (ఏ.ఆర్/ పురుషులు, స్త్రీలు), పోలీసు విభాగంలో | 1067 |
| 03 | 53 | వార్డెన్స్ (పురుషులు), జైళ్ళశాఖలో, కరెక్షనల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ | 240 |
| 04 | 54 | వార్డెన్స్ (స్త్రీలు), జైళ్ళశాఖలో, కరెక్షనల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ | 25 |

**అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేస్తున్నప్పుడు తమ ఫోటో, సంతకం, కులధృవీకరణ పత్రం (బి.సి, యస్.సి.,యస్.టీ. అభ్యర్థులకు) జతపరచాలి (అప్‌లోడ్ చేయాలి)**

ప్రిలిమినరీ రాత పరీక్ష 16-10-2016 (ఆదివారం) ఉదయం 10.గం.నుంచి మధ్యాహ్నం 01.గం. వరకు (3గంటలు) జరుగుతుంది. రిజిష్టరు చేసుకున్న అభ్యర్థులు వెబ్‌సైటు నుంచి తమ హాల్ టిక్కట్లను ప్రిలిమినరీ టెస్టుకు 10రోజులు ముందే డౌన్‌లోడ్ చేసుకోవాలి.

**2.** (A) **వివిధ యూనిట్లలో పోస్ట్‌కోడ్ నెం. 21, 22 పోస్టుల వివరాలు**

| క్రమసంఖ్య | యూనిట్ పేరు | పోస్ట్‌కోడ్ 21 | | పోస్ట్‌కోడ్ 21 | |
|---|---|---|---|---|---|
| | | L.R. | D.R. | L.R. | D.R. |
| 01 | శ్రీకాకుళం | 16 | 130 | 07 | 10 |
| 02 | విజయనగరం | 06 | 96 | 04 | 36 |
| 03 | విశాఖపట్నం సిటీ | 13 | 192 | 16 | 41 |
| 04 | విశాఖపట్నం రూరల్ | 26 | 171 | 14 | 104 |
| 05 | తూర్పుగోదావరి | 13 | 201 | 13 | 27 |
| 06 | రాజమండ్రి అర్బన్ | 30 | 58 | 04 | 03 |
| 07 | పశ్చిమగోదావరి | 07 | 139 | 06 | 34 |
| 08 | విజయవాడ సిటీ | 16 | 308 | 07 | 205 |
| 09 | కృష్ణా | 11 | 179 | - | 88 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 10 | గుంటూరు రూరల్ | 02 | 403 | – | 97 |
| 11 | గుంటూరు అర్బన్ | 07 | 48 | – | 20 |
| 12 | ప్రకాశం | 16 | 163 | 03 | 27 |
| 13 | నెల్లూరు | 08 | 246 | 01 | 43 |
| 14 | చిత్తూరు | 13 | 119 | 04 | 75 |
| 15 | తిరుపతి అర్బన్ | 06 | 65 | 01 | 63 |
| 16 | అనంతపురం | 07 | 211 | 04 | 56 |
| 17 | కర్నూలు | 02 | 180 | 03 | 36 |
| 18 | కడప | 04 | 104 | 01 | 14 |
| | **మొత్తం** | **203** | **3013** | **88** | **979** |

## B) కేటగిరీల వారిగా, యూనిట్లలో బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలు

### పోస్టుకోడ్ నెం. 21

| క్రమసంఖ్య | యూనిట్ పేరు | BC-A | BC-B | BC-C | BC-D | BC-E | SC | ST | ABO-ST | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 01 | శ్రీకాకుళం | - | - | 2 | - | 14 | - | - | - | 16 |
| 02 | విజయనగరం | - | - | 1 | - | 1 | - | - | 4 | 06 |
| 03 | విశాఖపట్నం సిటీ | - | - | 5 | - | 8 | - | - | - | 13 |
| 04 | విశాఖపట్నం రూరల్ | - | - | 4 | - | 22 | - | - | - | 26 |
| 05 | తూర్పుగోదావరి | 1 | - | 5 | - | 7 | - | - | - | 13 |
| 06 | రాజమండ్రి అర్బన్ | 7 | 5 | 4 | 3 | 11 | - | - | - | 30 |
| 07 | పశ్చిమగోదావరి | - | - | - | - | 7 | - | - | - | 7 |
| 08 | విజయవాడ సిటీ | 3 | 7 | 1 | 1 | 4 | - | - | - | 16 |
| 09 | కృష్ణా | 1 | 5 | 1 | 1 | 3 | - | - | - | 11 |
| 10 | గుంటూరు రూరల్ | - | - | 1 | - | 1 | - | - | - | 2 |
| 11 | గుంటూరు అర్బన్ | 4 | - | 1 | - | 2 | - | - | - | 7 |
| 12 | ప్రకాశం | 2 | 6 | 2 | 4 | 2 | - | - | - | 16 |
| 13 | నెల్లూరు | - | 4 | - | - | 2 | - | 2 | - | 8 |
| 14 | చిత్తూరు | - | - | 10 | - | 3 | - | - | - | 13 |
| 15 | తిరుపతి అర్బన్ | - | - | 3 | - | 3 | - | - | - | 6 |
| 16 | అనంతపురం | - | - | 7 | - | - | - | - | - | 7 |
| 17 | కర్నూలు | - | - | 2 | - | - | - | - | - | 2 |
| 18 | కడప | - | - | 1 | - | 3 | - | - | - | 4 |
| | **మొత్తం** | **18** | **27** | **50** | **9** | **93** | **0** | **2** | **4** | **203** |

C) **కేటగిరీల వారిగా, యూనిట్లలో బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలు**

**పోస్టుకోడ్ నెం. 22**

| **క్రమసంఖ్య** | **యూనిట్ పేరు** | BC-A | BC-B | BC-C | BC-D | BC-E | SC | ST | **మొత్తం** |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 01 | శ్రీకాకుళం | - | - | 1 | - | 6 | - | - | 7 |
| 02 | విజయనగరం | - | - | 1 | - | 3 | - | - | 04 |
| 03 | విశాఖపట్నం సిటీ | - | - | 4 | - | 12 | - | - | 16 |
| 04 | విశాఖపట్నం రూరల్ | - | - | 3 | - | 11 | - | - | 14 |
| 05 | తూర్పుగోదావరి | - | - | 2 | - | 11 | - | - | 13 |
| 06 | రాజమండ్రి అర్బన్ | - | - | 1 | - | 3 | - | - | 4 |
| 07 | పశ్చిమగోదావరి | - | - | - | - | 6 | - | - | 6 |
| 08 | విజయవాడ సిటీ | 3 | 3 | 1 | - | - | - | - | 7 |
| 09 | కృష్ణా | - | - | - | - | - | - | - | - |
| 10 | గుంటూరు రూరల్ | - | - | - | - | - | - | - | - |
| 11 | గుంటూరు అర్బన్ | - | - | - | - | - | - | - | - |
| 12 | ప్రకాశం | - | - | 3 | - | - | - | - | 3 |
| 13 | నెల్లూరు | - | - | 1 | - | - | - | - | 1 |
| 14 | చిత్తూరు | - | - | 4 | - | - | - | - | 4 |
| 15 | తిరుపతి అర్బన్ | - | - | 1 | - | - | - | - | 1 |
| 16 | అనంతపురం | - | - | 4 | - | - | - | - | 4 |
| 17 | కర్నూలు | - | - | 3 | - | - | - | - | 3 |
| 18 | కడప | - | - | 1 | - | - | - | - | 1 |
| | **మొత్తం** | **3** | **3** | **30** | - | **52** | - | - | **88** |

L.R. – లిమిడెడ్ రిక్రూట్‌మెంట్ (బ్యాక్‌లాగ్ ఖాళీలు) : ఈ ఖాళీలన్నీ సంబంధిత రెవిన్యూ జిల్లాలోని స్థానిక అభ్యర్థులతోనే పూరించడం జరుగుతుంది.

D.R. – డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (ఈ ఖాళీలలో రూల్ 3 (డి) కింద స్పెషల్ కేటగిరీలు, షెడ్యూల్డ్ ఏరియా యస్.సి.టి.పోలీస్‌కానిస్టేబుల్ (సివిల్) కోసం 75 శాతం పూరించడం జరుగుతుంది)

**3. పోస్టుకు సంబంధించిన రూల్స్** :

a) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు G.O. Ms.No 315 Home (Pol.C) Department, తేదీ 13-10-1999, లోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ (స్టయిపండరీ కేడెట్ ట్రయినీ) రూల్స్, సంబంధిత సంస్కరణల ప్రకారం పోలీసు డిపార్టుమెంటులో పైన పేర్కొన్న పోస్టులకు (పోస్ట్ కోడ్ నెంబర్లు 15, 77) రిక్రూట్‌మెంట్ జరుగుతోంది.

b) ప్రిజన్స్ అండ్ కరెక్షనల్‌సర్వీసెస్ డిపార్టుమెంటులోని పోస్టులను (పోస్ట్‌కోడ్ నెంబర్లు 53, 54) ఆంధ్రప్రదేశ్ జైల్స్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం పూరించడం జరుగుతుంది. ఈ రూల్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ. ఎం.ఎస్.నెం. 514,హోమ్ (ప్రిజన్స్ ఏ) డిపార్ట్‌మెంట్; తేదీ, 23.11.93, దానికి తర్వాతి సంస్కరణలు, ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 303 హోమ్ (ప్రిజన్స్ ఏ) డిపార్టుమెంట్, తేదీ, 20.12.2007, దానికి తర్వాతి సంస్కరణలు, ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 110 జి.ఏ. (యసయిఆర్ ఏ) డిపార్ట్‌మెంట్, తేదీ 28.02.2008, జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 216, జనరల్ ఆడ్మినిస్ట్రేషన్, (సర్వీసెస్ ఏ), డిపార్టుమెంట్, తేదీ 17.04.2008, జి.ఓ.ఎం.ఎస్.నెంబర్ 261 హోమ్ (ప్రిజన్స్ ఏ) డిపార్టుమెంట్, తేదీ 04.10.2010, జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 62, హోమ్ (ప్రిజన్స్) డిపార్టుమెంట్,

తేదీ 23.02.2013, జి.ఓ.ఎం.ఎస్.నెంబర్ 166 హోమ్ (ప్రిజన్స్) డిపార్టుమెంట్, తేదీ 10.07.2013, జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 49, హోమ్ (ప్రిజన్స్ & ఫైర్ సర్వీసెస్) డిపార్టుమెంట్, తేదీ 07.05.2015, జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 05 హోమ్ (లీగల్ 2) డిపార్టుమెంట్, తేదీ 19.01.2016 లలో ఈ రూల్స్ జారీ అయ్యాయి.

**4. మహిళల రిజర్వేషన్లు:**

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో పోస్ట్‌కోడ్ నెం.21 కు ప్రతి కేటగిరీలోను 331/3% మహిళలకు రిజర్వు చేయబడ్డాయి. పోస్ట్‌కోడ్ నెం.22 కు ప్రతి కేటగిరీలోను 20% మహిళలకు రిజర్వు చేయబడ్డాయి.అర్హతలున్న మహిళా అభ్యర్థులు లభించని పక్షంలో వారికోసం రిజర్వు చేయబడిన ఖాళీలు మరుసటి సంవత్సరానికి వాయిదా వేయడం జరగదు. ఆ కేటగిరీలో పురుష అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. సఫిషియన్సీ సూత్రం ప్రకారం హారిజాంటల్ రిజర్వేషన్లు horizontal reservation ఇవ్వడం జరుగుతుంది. రిజర్వేషన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996లోని సంబంధిత రూల్స్ ప్రకారం మహిళల రిజర్వేషన్లు వారు ఏ వర్గానికి చెందినవారో దానికి దామాషా ప్రకారం సర్దుబాటు చేయడం జరుగుతుంది.

5. ప్రత్యేక రిజర్వేషన్లకు సంబంధించి, అంటే BC-A, BC-B, BC-C, BC-D, BCE, SC, ST and Ex.Servicemen రిజర్వేషన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996లోని రూల్ 22 వర్తిస్తుంది. మినహాయింపు షెడ్యూల్డ్ ఏరియాస్ ఆఫ్ స్టయపెండరీ కేడెట్ ట్రయినీ కానిస్టేబుల్స్ (సివిల్) లోని 75 % ఖాళీలకు వర్తిస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 101 హోమ్ (లీగల్ 2) డిపార్టుమెంట్ తేదీ 16.02.2009 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టయిపెండరీ ట్రయినీ కానిస్టేబుల్స్ (సివిల్) పోస్టుల్లో 75 % పోస్టులను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని స్థానికులైన షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడ్డాయి.

**6. ప్రత్యేక కేటగిరీలకు రిజర్వేషన్లు :**

ప్రత్యేక కేటగిరీలు అంటే, క్రీడాకారులు (మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్), నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ), పోలీసు సిబ్బంది పిల్లలకు (సిపిపి), మరణించిన, వికలాంగులైన పోలీసు సిబ్బంది పిల్లలకు (సిడిఐ), హోంగార్డులకు పేరా 20 లోని వివరాల ప్రకారం హారిజాంటల్ పద్ధతిలో లేదా కంపార్ట్‌మెంటల్ బేసిస్‌తో సర్దుబాటు చేయడం జరుగుతుంది. అంటే అభ్యర్థులకు ప్రత్యేక కేటగిరిలో రిజర్వేషను ఆ అభ్యర్థి ఏ వర్గానికి చెందినవాడో ఆ వర్గం రిజర్వేషనుకు దామాషాలో ఉంటుంది.

**వెనుకబడిన వర్గాలు, యస్.సీ.,యస్.టీ.లకు సంబంధించి (పేరా 7 & 8)**

7. గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు. పేరా (10) (B) (b) (i)) లోను లేదా/మరియు 'BC-E group' రిజర్వేషను లేదా బిసి–ఈ గ్రూపులోని ఏ కేటగిరికైనా రిజర్వేషను అనేది న్యాయస్థానాల్లో పెండింగులో ఉన్న కేసు తీర్పుపై ఆధారపడి ఉంటుంది. అయితే గరిష్ట వయోపరిమితిలో సడలింపు పేరా (10) (B) (b) (i)) లోను లేదా/మరియు 'BC-E group' రిజర్వేషను, బిసి–ఈ గ్రూపులోని మొదటి ఫద్నాలుగు కేటగిరీలకు, సుప్రీంకోర్టులో సివిల్ అప్పీల్స్ నెం.2628-2637 of 2010 లో ఇవ్వబడిన ఇంటెరిమ్ ఆర్డర్ల ప్రకారం ఉంటుంది. ప్రభుత్వ ఉత్తర్వు నెం.23, వెనుకబడిన కులాల సంక్షేమ విభాగం, తేదీ 07.07.2007, సీరియల్ నెంబరు 15లో పేర్కొనబడిన కులాలను 'OC' గా పరిగణించడం జరుగుతుంది.

**8. క్రీమీ లేయర్:**

**వెనుకబడిన వర్గాలలో క్రీమీలేయరును రిజర్వేషను సౌకర్యం నుంచి తప్పించడానికి ప్రభుత్వం G.O.Ms.No. 3, Backward Classes Welfare (C2) Department తేదీ 04-04-2006 and G.O.Ms. No. 26 Backward Classes Welfare (C) Dept., తేదీ 09.12.2013, ఉత్తర్వులలో అవసరమైన నియమనిబంధనలు పేర్కొంది. క్రీమిలేయరును గుర్తించడానికి భారత ప్రభుత్వం సూచించిన క్రయిటేరియాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వార్షిక ఆదాయ పరిమితిని రు. 6,00,000/–గా నిర్ధారించింది.**

ఎ. వెనుకబడిన కులాలు, యస్.సి., యస్.టీ.,కులాలకు చెందిన వారు వయోపరిమితిలో సడలింపు పొందాలంటే, కులధృవీకరణ పత్రం, పుట్టినతేదీ ధృవీకరణ పత్రాలను Annexure - II లో పేర్కొనబడిన ఫార్మాట్‌లో దాఖలు చేయాలి.ఋ ధృవీకరణ పత్రాలు G.O. Ms. No. 58 SW (J) Dept., తేదీ12-05-1997 ప్రకారం తగిన రెవిన్యూ అధికారులు జారీ చేసినవి మాత్రమే చెల్లుతాయి.

బి. వెనుకబడిన కులాల్లో G.O.Ms.No. 3, Backward Classes Welfare (C2) Department, Rc. No. 247/ R&T/Rect.2/2016, తేదీ 01.09.2016, 3 of 23 తేదీ 04-04-2006 and G.O.Ms. No. 26 Backward Classes Welfare (C) Dept., తేదీ-09.12.2013 ప్రకారం నిర్వచించబడిన క్రీమీలేయరుకు చెందనివారు మాత్రమే రిజర్వేషను సౌకర్యం పొందగలరు. Annexure - V లో ఇవ్వబడిన ఫార్మాట్ ప్రకారం క్రీమీలేయరులో లేనట్లు ధృవీకరించే పత్రము, అలాగే Annexure - IV ప్రకారం కులధృవీకరణ పత్రము సంబంధిత అధికారి (తహసీలుదారు) నుంచి తీసుకుని దాఖలు చేయవలసి ఉంటుంది.

సి. క్రీమీలేయరుకు చెందిన వెనుకబడిన కులాల అభ్యర్థులు వయోపరిమితిలో సడలింపు పొందడానికి అర్హులు. కాని రిజర్వేషను కోటా పొందే అర్హత లేదు. అలాంటి వారు Annexure - IV ప్రకారం కులధృవీకరణ పత్రము దాఖలు చేయాలి.

9. అవసరమైన విద్యార్హతలు, వయసు, శారీరక ప్రమాణాలు, ఎంపిక ప్రక్రియ వగైరా వివరాలు కింద ఇవ్వబడ్డాయి. ఈ నోటిఫికేషనులోని సూచనలను, ఆన్‌లైన్ ధరఖాస్తులు పంపడానికి ఇవ్వబడిన సూచనలను అభ్యర్థులు శ్రద్ధగా చదవాలి.

**10. అర్హత నియమాలు:**

ఎ. (i) పోస్ట్‌కోడ్ 21, 22లలో పేర్కొన్న పోస్టులకు స్త్రీలు, పురుషులు అర్హులు

(ii) పోస్ట్‌కోడ్ 53లో పేర్కొన్న పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులు

(iii) పోస్ట్‌కోడ్ 53లో పేర్కొన్న పోస్టులకు స్త్రీలు మాత్రమే అర్హులు

బి. వయోపరిమితి:

**ఎ. సాధారణ నియమం:**

పోస్ట్‌కోడ్ నెంబర్లు 21& 22లకు

(i) **ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానికుడైన వ్యక్తి, ఈ నోటిఫికేషన్ జారీ సమయానికి ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగానికి పనిచేస్తున్న వ్యక్తి,** హెూంగార్డుగా రెండు సంవత్సరాల కాలంలో కనీసం 360 రోజులు డ్యూటీ చేసిన వ్యక్తి, ఇంకా హెూంగార్డుగా విధులు కొనసాగిస్తున్న వ్యక్తి, 18 సంవత్సరాల వయస్సు దాటిన వ్యక్తి, జులై 1, 2016 నాటికి 30 సంవత్సరాల లోపు వయసున్న వ్యక్తి, పుట్టిన తేదీ జులై 2, 1986 కన్నా ముందు గానీ లేదా జులై 1, 1998 తర్వాత కాని లేని వ్యక్తి.

(ii) ఇతర అభ్యర్థులందరికీ సంబంధించి, 18 సంవత్సరాల వయసు ఉండాలి. **జులై 1, 2016 నాటికి 22 సంవత్సరాల వయసు దాటరాదు.** పుట్టినతేదీ జులై 2, 1994కు ముందుగాని, జులై 1 1998 తర్వాత గాని ఉండరాదు.

పోస్ట్‌కోడ్ నెంబర్లు 53& 54లకు

18 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి, జులై 1, 2016 నాటికి 30 సంవత్సరాల లోపు వయసున్న వ్యక్తి, పుట్టిన తేదీ జులై 2, 1986 కన్నా ముందు గానీ లేదా జులై 1, 1998 తర్వాత కాని లేని వ్యక్తి.

**బి. వయోపరిమితి సడలింపు**

పోస్ట్‌కోడ్ నెంబర్లు 21& 22లకు

పైన పేర్కొన్న గరిష్ట వయోపరిమితిని క్రింది సందర్భాలలో సడలించడం జరుగుతుంది.

(i) అభ్యర్థి వెనుకబడిన కులాలకు, యస్.సి., యస్.టి. కులాలకు చెందినవాడైతే గరిష్ఠ వయోపరిమితి సడలింపు ఐదేళ్ళు.

(ii) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగి అయితే రెగ్యులర్ సర్వీసు కాలం గరిష్ఠంగా ఐదేళ్ళ వరకు సడలింపుగా పరిగణించబడుతుంది. అయితే ఏ.పి.ట్రాన్స్‌కో, డిస్కమ్, ఏ.పి.జెన్‌కో, ఏపియస్ ఆర్‌టీసీ, కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు, స్థానికసంస్థలు మొదలైన వాటిలో పనిచేసే ఉద్యోగులకు ఈ సడలింపు వర్తించదు.

(iii) భారతసైన్యం, నౌకాదళం, ఎయిర్‌ఫోర్సుల్లో పనిచేసిన వారికి సర్వీసుతోపాటు అదనంగా మూడేళ్ళ

వయోపరిమితి సడలింపు లభిస్తుంది.

(iv) ఎన్‌సీసీలో కాడెట్ కార్ప్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా కనీసం 6 నెలలు ఫుల్‌టైమ్ పనిచేసి ఉన్న వ్యక్తికి అతని సర్వీసుతో పాటు మూడు సంవత్సరాల కాలం వయోపరిమితి సడలింపు లభిస్తుంది.

(v) స్టేట్ సెన్సస్ డిపార్టుమెంటులో తాత్కాలిక ఉద్యోగిగా కనీసం 6 నెలల కాలం 1991లో పనిచేసి బయటికి వచ్చిన వ్యక్తికి మూడేళ్ళ వయోపరిమితి లభిస్తుంది.

(vi) వితంతువులు, విడాకులు పొందిన మహిళలకు లేదా న్యాయస్థానం ద్వారా భర్త నుంచి సెపరేషన్ పొంది పునర్వివాహం చేసుకోని మహిళలకు

a) అభ్యర్థి యస్.సి., లేదా యస్.టి.లకు చెంది ఉంటే కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. జులై 1, 2016 నాటికి 40 సంవత్సరాలు దాటి ఉండరాదు. పుట్టినతేదీ జులై 2, 1976కు ముందుగానీ, జులై 1, 1998 తర్వాతగాని ఉండరాదు.

b) యస్.సి., యస్.టీ.లు కాకుండా మిగిలిన అభ్యర్థులు కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. జులై 1, 2016 నాటికి 35 సంవత్సరాలు దాటరాదు. అంటే పుట్టినతేదీ జులై 2, 1981కి ముందుగానీ, జులై 1, 1998 తర్వాత గాని ఉండరాదు.

గమనిక : వితంతువు, విడాకులు పొందిన స్త్రీ లేదా న్యాయస్థానం ద్వారా భర్త నుంచి వేర్పాటు పోందిన స్త్రీగా రిజర్వేషను కోరుతున్న అభ్యర్థులు కింద పేర్కొన్న సంబంధిత పత్రాలు దాఖలు చేయాలి.

(i) వితంతువైతే భర్త మరణానికి సంబంధించిన డెత్ సర్టిఫికేటు, దాంతోపాటు పునర్వివాహం చేసుకోలేదని అఫిడవిటు దాఖలు చేయాలి.

(ii) విడాకులు పొందిన మహిళ, న్యాయస్థానం ద్వారా భర్త నుంచి వేర్పాటు పొందిన మహిళ అయితే విడాకులు లేదా న్యాయస్థానం ద్వారా వేర్పాటును ధృవీకరించే కోర్టు తీర్పు లేదా డిక్రీ సర్టిఫికేటు కాపీని దాఖలు చేయాలి. దాంతోపాటు తాను పునర్వివాహం చేసుకోలేదన్న అఫిడవిటు కూడా దాఖలు చేయాలి.

**పోస్టుకోడ్ నెంబర్లు 53&54లకు**

పైన పేరా (a) (2) పేర్కొన్న గరిష్ట వయోపరిమితిని క్రింది విధంగా సడలించడం జరుగుతుంది.

a) అభ్యర్థి వెనుకబడిన కులాలకు, యస్.సి., యస్.టి. కులాలకు చెందినవాడైతే గరిష్ఠ వయోపరిమితి సడలింపు ఐదేళ్ళు.

b) వితంతువులు, విడాకులు పొందిన మహిళలకు లేదా న్యాయస్థానం ద్వారా భర్త నుంచి సెపరేషన్ పొంది పునర్వివాహం చేసుకోని మహిళలకు (పోస్టుకోడ్ నెం. 54కు మాత్రమే)

a) అభ్యర్థి యస్.సి., లేదా యస్.టి.లకు చెంది ఉంటే కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. జులై 1, 2016 నాటికి 40 సంవత్సరాలు దాటి ఉండరాదు. పుట్టినతేదీ జులై 2, 1976కు ముందుగానీ, జులై 1, 1998 తర్వాతగాని ఉండరాదు.

b) యస్.సి., యస్.టీ.లు కాకుండా మిగిలిన అభ్యర్థులు కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. జులై 1, 2016 నాటికి 35 సంవత్సరాలు దాటరాదు. అంటే పుట్టినతేదీ జులై 2, 1981కి ముందుగానీ, జులై 1, 1998 తర్వాత గాని ఉండరాదు.

గమనిక : వితంతువు, విడాకులు పొందిన స్త్రీ లేదా న్యాయస్థానం ద్వారా భర్త నుంచి వేర్పాటు పోందిన స్త్రీగా రిజర్వేషను కోరుతున్న అభ్యర్థులు కింద పేర్కొన్న సంబంధిత పత్రాలు దాఖలు చేయాలి.

(i) వితంతువైతే భర్త మరణానికి సంబంధించిన డెత్ సర్టిఫికేటు, దాంతోపాటు పునర్వివాహం చేసుకోలేదని అఫిడవిటు దాఖలు చేయాలి.

(ii) విడాకులు పొందిన మహిళ, న్యాయస్థానం ద్వారా భర్త నుంచి వేర్పాటు పొందిన మహిళ అయితే విడాకులు లేదా న్యాయస్థానం ద్వారా వేర్పాటును ధృవీకరించే కోర్టు తీర్పు లేదా డిక్రీ సర్టిఫికేటు కాపీని దాఖలు చేయాలి. దాంతోపాటు తాను పునర్వివాహం చేసుకోలేదన్న అఫిడవిటు కూడా దాఖలు చేయాలి.

**పైన పేర్కొన్న సడలింపులు మినహా మరేలాంటి మినహాయింపులు వయోపరిమితి విషయంలో వర్తించవు.**

**గమనిక:** సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ (యస్‌యస్‌సి), మెట్రిక్యులేషన్, లేదా తత్సమానమైన పరీక్షలో పేర్కొనబడిన పుట్టినతేదీయే అధికారికంగా SLPRB, AP గుర్తిస్తుంది. మరెలాంటి పుట్టినతేదీ పత్రాలైనా, ఉదాహరణకు జాతకాలు, అఫిడవిట్లు, మునిసిపల్ కార్పోరేషను నుంచి పత్రాలు, సర్వీసు రికార్డులు ఏవీ చెల్లవు.

## 11. కనీస విద్యార్హతలు

**పోస్టుకోడ్ నెం.21,22,53,54లకు కనీస విద్యార్హతలు**

అభ్యర్థి జులై 1, 2016 నాటికి ఇంటర్మీడియెట్ లేదా తత్సమానంగా ప్రభుత్వం గుర్తించిన పరీక్ష పాసై ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతులకు చెందిన అభ్యర్థులు జులై 1, 2016 నాటికి యస్.యస్.సి. లేదా తత్సమానంగా ప్రభుత్వం గుర్తించిన పరీక్ష పాసై ఉండాలి. దానితో పాటు ఇంటర్మీడియెట్ మొదటి రెండవ సంవత్సరం చదివి, పరీక్షలకు హాజరై ఉండాలి.

**గమనిక :** పైన పేర్కొన్న విద్యార్హతల కన్నా అధికమైన విద్యార్హతలున్న వారిని కూడా ఎంపికకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. వారిని కూడా పైన పేర్కొన్న విద్యార్హతలు గలవారితో సమానంగానే పరిగణించడం జరుగుతుంది.

## 12. శారీరక ప్రమాణాలు

**అభ్యర్థులు క్రింది శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి**

**పోస్టుకోడ్ నెంబర్లు 21, 22**

**పురుషులు**

ఎ. ఎత్తు : 167.6 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 86.3 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీలు పెరగాలి.

**స్త్రీలు**

ఎ. ఎత్తు : 152.5 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. బరువు : 40 కిలోలకు తక్కువ ఉండరాదు

**గమనిక:** యస్.టీ.కులాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఆదివాసీ అభ్యర్థులు కింది ప్రమాణాలు ఉంటే చాలు:

పోస్టుకోడ్ నెంబర్లు 15, 17లకు

**పురుషులు :**

ఎ. ఎత్తు : 160 సెం.మీలకు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 80 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 3సెం.మీలు పెరగాలి.

**స్త్రీలు**

ఎ. ఎత్తు : 150 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. బరువు : 38 కిలోలకు తక్కువ ఉండరాదు

పోస్టుకోడ్ నెం. 53

**పురుషులు :**

ఎ. ఎత్తు : 168 సెం.మీలకు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 87 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీలు పెరగాలి.

**గమనిక:** యస్.టీ.కులాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో అవసరమైన శారీరక ప్రమాణాలున్న అభ్యర్థులు దొరకని కారణంగా రిజర్వుడు కోటా పూర్తికాని పరిస్థితిలో ఆదివాసీ అభ్యర్థులు కింది ప్రమాణాలు ఉంటే చాలు:

**పురుషులు :**

ఎ. ఎత్తు : 164 సెం.మీలకు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 83 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 5మ సెం.మీలు పెరగాలి.

పోస్టుకోడ్ నెం. 54

**స్త్రీలు :**

ఎ. ఎత్తు : 153 సెం.మీలకు తక్కువ ఉండరాదు.

బి. బరువు : 45.5 కి.గ్రా.కు తక్కువ ఉండరాదు

**13. వైద్య ప్రమాణాలు:**

పోస్టుకోడ్ నెం. 21,22,53 & 54

ఎ. కంటి చూపు : ఎంపికకు కంటిచూపు ప్రమాణాలు కిందివిధంగా ఉండాలి.

**i)**

| | | కుడి కన్ను | ఎడమకన్ను |
|---|---|---|---|
| (i) | దూరపు చూపు | 6/6 | 6/6 |
| (ii) | దగ్గరి చూపు | 0/5 | 0/5 |

**ii)**ప్రతి కన్నులోను పూర్తి ఫీల్డ్ విజన్ ఉండాలి.

**iii)**కలర్ బ్లయిండ్‌నెస్, మెల్ల, లేదా కంటికి, కనురెప్పలకు సంబంధించిన మరేదైనా వైకల్యం అనర్హతగా పరిగణించబడుతుంది.

బి. అభ్యర్థి దృఢమైన ఆరోగ్యం కలిగి ఉండాలి. ఎలాంటి వైకల్యమూ ఉండరాదు. ఎలాంటి లోపము ఉన్నా అనర్హతగా పరిగణించబడుతుంది.

సి. కింది లోపాలు లేదా వ్యాధులున్న వారు ఈ ఉద్యోగాలకు అర్హులు కాదు.

i) శారీరకంగా వికలాంగులు

ii) మోకాళ్ళు తగిలేవారు (Knocking-knees), ఎదుర్రొమ్ము ఉబ్బెత్తుగా ఉన్నవారు (pigeon chest), పాదాలు చదునుగా ఉన్నవారు (flat foot), అనారోగ్య సిరలు (Vericose veins), కాలిబొటనవేలు వంగినవారు (Hammer toes), కాలుచేతులు విరిగిన వారు, దంతక్షయం ఉన్నవారు, నత్తి, పాక్షిక చెవుడు, అసాధారణ మానసిక ప్రవృత్తి కలిగిన వారు

**గమనిక :** అభ్యర్థులు ధరఖాస్తు చేయడానికి ముందే **సివిల్ సర్జను** ద్వారా పరీక్షలు చేయించుకుంటే మంచిది. అవసరమైన శారీరక, వైద్య ప్రమాణాలున్నదీ లేనిదీ ముందుగానే తెలుసుకుంటే నిరశకు గురయ్యే పరిస్థితి ఉండదు.

**14. రుసుము**

ఎ. ఓ.సి., బి.సి.లకు నిర్ధారిత రుసుము రు.300/- (మూడు వందల రూపాయలు మాత్రమే). యస్.సి.,యస్.టీ. లకు నిర్ధారిత రుసుము రు. 150/- (నూట యాభై రూపాయలు మాత్రమే). ధరఖాస్తు ప్రాసెసింగ్ కోసము, పరీక్షల కోసము ఈ రుసుము చెల్లించవలసి ఉంటుంది.

**బి. రుసుము చెల్లించే పద్ధతి:**

**స్టెప్ 1 :**అభ్యర్థి ఏదైనా మీ సేవా/ఎ.పి.ఆన్‌లైన్/టి.యస్.ఆన్‌లైన్ కేంద్రానికి వెళ్ళాలి. తన మౌలిక వ్యక్తిగత

వివరాలు అంటే పేరు, తండ్రిపేరు, పుట్టినతేదీ, మొబైల్ నెంబరు, కులం, యస్‌యస్‌సీ లేదా దానికి సమానమైన పరీక్ష హాల్ టిక్కట్టు నెంబరు తదితర వివరాలు తెలియజేసి నిర్ధారిత రుసుము చెల్లించాలి. రిక్రూట్‌మెంట్ నోటిఫికేషను ఫీజును చైర్మన్, స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ పేర చెల్లించాలి.

**స్టెప్ 2 :** మీ సేవా/ ఏ.పి.ఆన్‌లైన్/ టి.యస్.ఆన్‌లైన్ నుంచి రుసుము చెల్లించిన రసీదు తీసుకున్న తర్వాత వెబ్‌సైట్ recruitment.appolice.gov.in ఓపెన్ చేయాలి. వెబ్‌సైటులో ఆన్‌లైన్ అప్లికేషను దాఖలు చేయాలి. ఫీజు చెల్లించిన తర్వాత ఆన్‌లైన్ అప్లికేషను ఫారం పంపకపోతే అలాంటి కేసులను ఎలాంటి నోటీసు లేకుండా తిరస్కరించడం జరుగుతుంది. ఒకసారి చెల్లించిన ఫీజు వెనక్కి ఇవ్వడం జరగదు.

15. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయాలనుకునేవారు ఒక ధరఖాస్తు పంపితే చాలు.

16. **తేదీ 14.09.2016 సాయంత్రం 5గం.ల** తర్వాత దాఖలు చేసిన అప్లికేషన్లు స్వీకరించబడవు. అసంపూర్ణంగా ఉన్న అప్లికేషన్లు స్వీకరించబడవు.

**17. అభ్యర్థులు తమ యోగ్యతను నిర్ధారించుకోవాలి:** అభ్యర్థులు తమ యోగ్యతలను ముందుగానే నిర్ధారించుకోవాలి. అన్ని అర్హతలు ఉన్నదీ లేనిదీ చూసుకోవాలి. నిర్ధారిత అర్హతా ప్రమాణాల ప్రకారమే అన్ని దశలలోను ఎంపిక జరుగుతుంది.

**కేవలం అడ్మిట్ కార్డు లేదా హాల్ టిక్కట్టు పొందినంత మాత్రాన బోర్డు వారి అభ్యర్థిత్వాన్ని స్వీకరించి ఎంపిక చేసిందని భావించరాదు.**

**ఒరిజినల్ సర్టిఫికేట్లను వెరిఫై చేయడం ద్వారా విద్యార్హతల ప్రమాణాలను బోర్డు నిర్ధారించుకుంటుంది. అభ్యర్థి ఫైనల్ క్వాలిఫికేషన్ ముగిసిన తర్వాత ఈ వెరిఫికేషన్ జరుగుతుంది.**

**18. ఎంపిక ప్రక్రియ :** పోస్టుకోడ్ నెంబర్లు 21,22,53 & 54లకు ఎంపిక ప్రక్రియ కిందివిధంగా ఉంటుంది.

**ఎ. ప్రిలిమినరీ సెలక్షన్ టెస్టు :**

ప్రిలీమినరీ రాతపరీక్షకు హాజరు కావలసి ఉంటుంది. రెండువందల మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్షలో రెండువందల ప్రశ్నలుంటాయి. ప్రిలీమినరీ టెస్టుకు సిలబస్ Annexure-II లో ఇవ్వబడింది.

**గమనిక : 1.** అభ్యర్థి ఈ పరీక్షలో ఉత్తీర్ణుడు కావడానికి కనీసం ఓ.సీ.అయితే 40% మార్కులు పొందవలసి ఉంటుంది. బి.సి. అభ్యర్థులు 35%, యస్.సి., యస్.టీ., మాజీ సైనికులు 30% మార్కులు సాధించవలసి ఉంటుంది.

2. పరీక్షలో అబ్జెక్టివ్ టైపు ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లీషు, తెలుగు భాషల్లో ఉంటాయి. OMR ఆన్సర్ షీటుపై అభ్యర్థులు జవాబులు రాయాలి. బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో మాత్రమే రాయాలి. అభ్యర్థులు తమతో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలి.

3. ప్రిలిమినరీ టెస్టులో వచ్చిన మార్కులు ఫైనల్ పరీక్షలో ఎంతమాత్రమూ పరిగణనలోకి తీసుకోబడవు. ఫైనల్ పరీక్షలో వచ్చిన మార్కులు మాత్రమే అక్కడ పరిగణనలో ఉంటాయి.

**ఇంటిమేషన్ లెటర్:** ప్రిలీమినరీ టెస్టులో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులకు హాజరయ్యే తేదీలు, స్థలము, సమయం తదితర వివరాలున్న ఇంటిమేషన్ లెటరు వెబ్‌సైటు recruitment.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవలసిన తేదీలను తెలియజేయడం జరుగుతుంది.

**బి. శారీరక ప్రమాణాల టెస్టు (ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు)**

ప్రిలిమినరీ రాత పరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులు శారీరక ప్రమాణాల టెస్టుకు హాజరుకావలసి ఉంటుంది. పైన పేరా 12లో శారీరక ప్రమాణాలు చెప్పబడ్డాయి. s

**సి. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు : పోస్టుకోడ్ నెంబర్లు 21,53 & 54**

పై పరీక్షల్లో నెగ్గినవారు తర్వాత ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు హాజరు కావాలి. స్త్రీలు, పురుషులు 1600 మీటర్లు (ఒక మైలు) పరుగులో క్వాలిఫై అవ్వాలి. ఆపై, క్రింద ఇవ్వబడిన మిగిలిన రెండు ఈవెంట్స్‌లో ఏదో ఒకదానిలో క్వాలిఫై అవ్వాలి.

| క్రమసంఖ్య | ఐటమ్ | క్వాలిఫైంగ్ టైము / దూరం | | |
|---|---|---|---|---|
| | | జనరల్ | మాజీ సైనికులు | స్త్రీలు |
| 01 | 100 మీటర్ల పరుగు | 15 సె. | 16.5 సె. | 18 |
| 02 | లాంగ్ జంప్ | 3.80 మీ. | 3.65 మీ. | 2.75 మీ |
| 03 | 1600 మీటర్ల పరుగు | 8 ని. | 9.30 ని. | 10.30ని. |

గమనిక: ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు క్వాలిఫైంగ్ టెస్టు.

(ii) **ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు : పోస్టుకోడ్ నెంబర్లు 54**

పై పరీక్షల్లో నెగ్గినవారు తర్వాత ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో నిర్ధారిత ప్రమాణాల మేరకు క్వాలిఫై కావాలి.

స్త్రీలు, పురుషులు మూడు ఈవెంట్స్‌లోను పాల్గొనాలి. ప్రతి ఈవెంట్‌కు 100 మార్కులు ఉంటాయి. మూడింటిలోను క్వాలిఫై అవ్వాలి

| క్రమసంఖ్య | ఐటమ్ | క్వాలిఫైంగ్ టైము / దూరం | | | |
|---|---|---|---|---|---|
| | | జనరల్ | మాజీ సైనికులు | స్త్రీలు | మార్కులు |
| 01 | 100 మీటర్ల పరుగు | 15 సె. | 16.5 సె. | 18 | 30 |
| 02 | లాంగ్ జంప్ | 3.80 మీ. | 3.65 మీ. | 2.75 మీ | 30 |
| 03 | 1600 మీటర్ల పరుగు | 8 ని. | 9.30 ని. | 10.30ని. | 40 |

పురుష అభ్యర్థులకు Annexure I (A) లో ప్రకారం మార్కులు ఇవ్వడం జరుగుతుంది.

మహిళ అభ్యర్థులకు Annexure I (B) లో ప్రకారం మార్కులు ఇవ్వడం జరుగుతుంది.

**డి.** (i) **చివరి రాత పరీక్ష పోస్టుకోడ్ నెంబర్లు 21, 53 & 54**

పైన పేర్కొన్న శారీరకప్రమాణాల పరీక్ష, శారీరక సామర్థ్యం పరీక్షలలో నెగ్గినవారు చివరి రాతపరీక్షకు (మూడుగంటలు)హాజరు కావలసి ఉంటుంది. రెండు వందల మార్కుల పరీక్ష ఉంటుంది. పరీక్షకు సంబంధించిన సిలబస్ Annexure -II లో ఇవ్వబడింది.

(ii) **చివరి రాత పరీక్ష పోస్టుకోడ్ నెంబర్లు 22**

పైన పేర్కొన్న శారీరకప్రమాణాల పరీక్ష, శారీరక సామర్థ్యం పరీక్షలలో నెగ్గినవారు చివరి రాతపరీక్షకు (మూడుగంటలు)హాజరు కావలసి ఉంటుంది. వంద మార్కుల పరీక్ష ఉంటుంది. రెండువందల ప్రశ్నలుంటాయి. పరీక్షకు సంబంధించిన సిలబస్ Annexure -II లో ఇవ్వబడింది.

| **పోస్టు కోడ్ నెంబర్లు** | **మార్కులు** |
|---|---|
| పోస్టుకోడ్ నెంబర్లు 21, 53, 54 | 200 |
| పోస్టుకోడ్ నెంబర్లు 22 | 100 |

**గమనిక : 1.** అభ్యర్థి ప్రతి పరీక్షలో ఉత్తీర్ణుడు కావడానికి కనీసం ఓ.సీ.అయితే 40% మార్కులు పొందవలసి ఉంటుంది. బి.సి. అభ్యర్థులు 35%, యస్.సి., యస్.టీ., మాజీ సైనికులు 30% మార్కులు సాధించవలసి ఉంటుంది.

2. అభ్యర్థి అప్లికేషను ఫారం దాఖలు చేస్తున్నప్పుడే తాను పరీక్ష రాసే ఆప్షనల్ లాంగ్వేజ్ పేర్కొనాలి.

4. రాతపరీక్షలో అబ్జెక్టివ్ టైపు ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. OMR ఆన్సర్ షీటుపై అభ్యర్థులు జవాబులు రాయాలి. బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో మాత్రమే రాయాలి. అభ్యర్థులు తమతో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలి.

**ఇ. చివరి సెలెక్షన్**

i) **పోస్టుకోడ్ నెం. 21**

అభ్యర్థి ఎంపిక అనేది కేవలం మెరిట్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో నెగ్గి, ఫైనల్ రాతపరీక్షకు హాజరైన అభ్యర్థి రెండు వందల మార్కుల్లో ఎన్ని మార్కులు స్కోరు చేశాడన్నదే ఎంపికకు ప్రమాణం అవుతుంది. "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డరు, 1975", జి.ఓ.(పి)నెం.763, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (యస్‌పిఎఫ్ ఏ) డిపార్టుమెంట్, తేదీ 15.11.1975, దానికి జరిగిన సంస్కరణలు, జి.ఓ.ఎం.ఎస్ నెం.8, జనరల్ అడ్మినిస్ట్రేషన్, (యస్‌పిఎఫ్ ఏ) డిపార్టుమెంట్, తేదీ 08.01.2002 ప్రకారం ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. మొదటి 20% పోస్టులను లోకల్, నాన్‌లోకల్ మిశ్రమ లిస్టునుంచి భర్తీ చేయడం జరుగుతుంది. మిగిలిన 80% పోస్టులను స్థానికులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.

ii) **పోస్టుకోడ్ నెం. 22**

అభ్యర్థి ఎంపిక అనేది కేవలం మెరిట్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో నెగ్గి, ఫైనల్ రాతపరీక్షకు హాజరైన అభ్యర్థి వంద మార్కుల్లో ఎన్ని మార్కులు స్కోరు చేశాడన్నదే ఎంపికకు ప్రమాణం అవుతుంది. "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డరు, 1975", జి.ఓ.(పి)నెం.763, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (యస్‌పిఎఫ ఏ) డిపార్టుమెంట్, తేదీ 15.11.1975, దానికి జరిగిన సంస్కరణలు, జి.ఓ.ఎం.ఎస్ నెం.8, జనరల్ అడ్మినిస్ట్రేషన్, (యస్‌పిఎఫ్ ఏ) డిపార్టుమెంట్, తేదీ 08.01.2002 ప్రకారం ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. మొదటి 20% పోస్టులను లోకల్, నాన్‌లోకల్ మిశ్రమ లిస్టునుంచి భర్తీ చేయడం జరుగుతుంది. మిగిలిన 80% పోస్టులను స్థానికులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.

iii) **పోస్టుకోడ్ నెం. 53 & 54**

అభ్యర్థి ఎంపిక అనేది కేవలం మెరిట్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో నెగ్గి, ఫైనల్ రాతపరీక్షకు హాజరైన అభ్యర్థి రెండు వందల మార్కుల్లో ఎన్ని మార్కులు స్కోరు చేశాడన్నదే ఎంపికకు ప్రమాణం అవుతుంది. "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డరు, 1975",ప్రకారం స్థానిక రిజర్వేషన్ రూలు ఈ పోస్టులకు వర్తించదు

**ఎఫ్. ప్రాధాన్యతలు:** ఒక కేటగిరిలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది అభ్యర్థులు సమానమైన మార్కులు పొందితే, వయసులో పెద్ద అయిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**19. స్థానిక అభ్యర్థులకు రిజర్వేషన్లు పోస్టుకోడ్ నెం. 21 & 22**

నోటిఫికేషన్ తేదీ నాటికి అమలులో ఉన్న రూల్స్, వాటి సంస్కరణల ప్రకారమే స్థానిక అభ్యర్థులకు రిజర్వేషన్లు ఉంటాయి. స్థానిక అభ్యర్థులుగా రిజర్వేషన్లు కోరేవారు అవసరమైన స్టడీ సర్టిఫికేట్లు దాఖలు చేయాలి (7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు లేదా 6వ తరగతి నుంచి 10 తరగతి వరకు (7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒకే జిల్లాలో చదవని వారికి). ఏ విద్యాసంస్థలోను చదవని వారు నిర్దిష్ట ప్రొఫార్మా ప్రకారమే రెసిడెన్స్ సర్టిఫికేటు దాఖలు చేయాలి.

గమనిక : భారత ప్రభుత్వం 09.06.2016 తేదీన గెజిట్ నోటిఫికేషన్ నెం.404 జారీ చేసింది.

జి.యస్.ఆర్.591 (ఇ) :భారతరాజ్యాంగంలోని అధికరణ 371 డి, క్లాజ్ (1) & (2)ల ప్రకారం సంక్రమించిన అధికారాలతో భారత రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డర్స్, 1975కు క్రింది సంస్కరణలు చేయడం జరిగింది.

1.

(i) ఈ ఆర్డరును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) అమెండ్‌మెంట్ ఆర్డర్ 2016 గా పిలవవచ్చు.

(ii) ఈ ఉత్తర్వు తక్షణమే అమలులోకి వస్తుంది.

2. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డర్స్, 1975లోని పేరాగ్రాఫ్ 7, సబ్ పేరాగ్రాఫ్ 2 తర్వాత వివరణకు ముందు క్రింది పేరాగ్రాఫ్ చేర్చాలి.

3. సబ్ పేరాగ్రాఫులు (1), (2)లలో ఉన్న ఏ విషయంతోను సంబంధం లేకుండా, జూన్ 2, 2014 తర్వాతి నుంచి

మూడేళ్ళ కాలం వరకు తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చినవారిని వారు నివసిస్తున్న ప్రాంతంలో స్థానికులుగా గుర్తించాలి. ఆ ప్రాంతంలో నివసించే స్థానిక అభ్యర్థులకు సమానంగా వారిని పరిగణించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగకల్పనకు జారీ చేసే ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లలో వారిని స్థానికులుగానే పరిగణించాలి.

3. దీనికి సంబంధించిన మోడాలిటీస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే సంబంధిత ఉత్తర్వులు రావచ్చును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన సూచనలమేరకు ఈ విధమైన అభ్యర్థులు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులకు హాజరవుతున్నప్పుడు అవసరమైన సర్టిఫికేట్లు దాఖలు చేయవలసి ఉంటుంది. కేవలం ప్రిలిమినరీ రాతపరీక్షలో నెగ్గిన అభ్యర్థులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

స్థానిక అభ్యర్థులకు నిర్వచనం

వన్. స్థానిక అభ్యర్థి అంటే ఏదన్నా ఉద్యోగానికి డైరెక్టు రిక్రూట్‌మెంటులో ఆ ప్రాంతానికి సంబంధించినవాడు. యస్.యస్.సి. లేదా తత్సమాన పరీక్షకు హాజరయ్యే ముందు వరుసగా నాలుగు సంవత్సరాలు అక్కడి విద్యాసంస్థల్లో చదివినవారు. అయితే ఆ నాలుగు సంవత్సరాల కాలం ఏ విద్యాసంస్థలోను చదవనట్లయితే, ఆ ప్రాంతంలో ఆ నాలుగు సంవత్సరాలు నివసిస్తున్నట్లు చూపించడం సరిపోతుంది.

టు. అభ్యర్థి పై షరతులకు అనుగుణంగా లేనట్లయితే, కనీసం ఏడు సంవత్సరాల కాలం నిర్ధారిత పరీక్షకు ముందు రెండు లేదా అంతకన్నా ఎక్కువ స్థానిక ప్రాంతాల్లో చదివి ఉంటే ఎక్కడ ఎక్కువ కాలం చదివినది స్థానికతను నిర్ధారించడానికి స్వీకరించడం జరుగుతుంది. అయితే ఆ కాలంలో ఎక్కడా విద్యాసంస్థల్లో చేరి చదవనట్లయితే ఏ స్థానిక ప్రాంతంలో ఎక్కువ కాలం నివసించింది స్థానికతకు ప్రమాణంగా తీసుకోవడం జరుగుతుంది. లేదా ఎక్కడ సమానకాలం నివసించింది స్థానికతకు ప్రమాణంగా తీసుకోవడం జరుగుతుంది.

త్రి. స్థానికతకు ప్రమాణంగా విద్యాభ్యాసాన్ని చూపిస్తుంటే యస్.యస్.సి.కి ముందు వరుసగా నాలుగు సంవత్సరాలు, అంటే 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యాసంస్థల నుంచి సర్టిఫికేటు దాఖలు చేయాలి. లేదా ఒకే జిల్లాలో ఈ కాలంలో చదివి ఉండనట్లయితే 7 సంవత్సరాల కాలం అంటే 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఏ ఏ విద్యాసంస్థల్లో చదివింది సర్టిఫికేటు Annexure-III (A) ప్రకారం దాఖలు చేయాలి. విద్యాసంస్థల్లో చేరి చదవనట్లయితే మండల్ రెవిన్యూ అధికారిగా స్వతంత్ర చార్జి కలిగి ఉన్న అధికారి హోదాకు తగ్గని అధికారితో రెసిడెన్సు సర్టిఫికేటును Annexure-III (B) ప్రకారం దాఖలు చేయాలి.

ఫోర్. అభ్యర్థి ఆ కాలంలో ఒకే మండలంలో నివసించనట్లయితే, ఒకే జిల్లాలో నివసించి ఉన్నట్లయితే ఆయా మండలాలకు చెందిన సంబంధిత మండల్ రెవిన్యూ ఆఫీసర్లతో సర్టిఫికేట్లను దాఖలు చేయాలి.

గమనిక : a) స్టడీ లేదా రెసిడెన్సు సర్టిఫికేటు ఏదో ఒకటి స్థానికతకు ప్రమాణంగా సరిపోతుంది.

ఏదన్నా విద్యాసంస్థలో యస్.యస్.సీ. వరకు చదివిన అభ్యర్థి స్థానికతకు ప్రమాణంగా రెసిడెన్సు సర్టిఫికేటు దాఖలు చేస్తే స్వీకరించడం జరగదు. అలాంటి అభ్యర్థులు స్థానికతకు ప్రమాణంగా స్టడీ సర్టిఫికేట్లే ఇవ్వాలి. అలాగే ఓపెన్ యూనివర్శిటీ ద్వారా యస్.యస్.సి./మెట్రిక్ చదవకుండానే డిగ్రీ చదివిన అభ్యర్థులు రెసిడెన్స్ సర్టిఫికేటులు మాత్రమే సమర్పించాలి.

**20. ప్రత్యేక కేటగిరీలకు స్పెషల్ రిప్రజంటేషన్:**

క్రింది ప్రత్యేక కేటగిరీలకు స్పెషల్ రిప్రజంటేషన్ కేవలం **ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానికులకు మాత్రమే వర్తిస్తుంది**

ii) **పోస్టుకోడ్ నెం. 21 : మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్** (MSP) **2%,** NCC 3%, హోంగార్డులకు 8%, పోలీసు సిబ్బంది పిల్లలకు (CPP) 4%, CDI **2%**

iii) **పోస్టుకోడ్ నెం. 22 : మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్** (MSP) **2%,** NCC 3%, హోంగార్డులకు 5%, పోలీసు సిబ్బంది పిల్లలకు (CPP) 4%, CDI **2%**

iii) **పోస్టుకోడ్ నెం. 53: జైలు సిబ్బంది పిల్లలకు** (CJP) **5%**

**బి. స్పెషల్ కేటగిరిలలో రిజర్వేషన్లకు క్రింది నియమనిబంధనలు వర్తిస్తాయి.**

**మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్** (MSP) ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996, రూల్ 2 (19) లోని నిర్వచనం ప్రకారం ఉండాలి. నోటిఫికేషన్ తేదీ నాటికి సంబంధిత అధికారి నుంచి అవసరమైన సర్టిఫికేటు పొందిన

అభ్యర్థులు ఈ కేటగిరీ కిందికి వస్తారు. ఈ కేటగిరీని క్రిందివిధంగా సబ్ డివైడ్ చేయడం జరిగింది.

కేటగిరి 1 : అంతర్జాతీయస్థాయిలో మెడల్స్ పొందినవారు లేదా క్రీడాపోటీల్లో పాల్గొన్నవారు

కేటగిరి 2 : జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంటుల్లోను లేదా ఆల్ ఇండియా స్కూల్ గేమ్స్‌లోను మెడల్స్ పొందినవారుల లేదా క్రీడాపోటీల్లో పాల్గొన్నవారు

కేటగిరి 3 : జోనల్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంటుల్లో మెడల్స్ పొందినవారు లేదా పాల్గొన్నవారు.

ఈ స్పెషల్ కేటగిరీలో కేటగిరి 1కు చెందిన వారికి ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. తగిన సంఖ్యలో అభ్యర్థులు లేని పక్షంలో కేటగిరి 2, కేటగిరి 3లను క్రమబద్దంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996లో పేర్కొన్న క్రీడలు

1. అథ్లెటిక్స్ (ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్) 2. బాడ్మింటన్, 3. బాస్కెట్ బాల్, 4. క్రికెట్, 5. హాకీ, 6. ఫుట్‌బాల్, 7. ఈత, 8.వాలీబాల్, 9.టేబుల్ టెన్నీస్, 10.టెన్నీస్, 11.వెయిట్ లిఫ్టింగ్, 12.రెజ్లింగ్, 13.బాక్సింగ్, 14.సైక్లింగ్, 15.జిమ్నాస్టిక్స్, 16.జూడో, 17.రైఫిల్ షూటింగ్, 18.కబాడ్డీ, 19.ఖోఖో, 20.బాల్ బాడ్మింటన్, 21.ఆర్చరీ, 22.ఈక్వెస్ట్రియన్ క్రీడలు, 23.హ్యాండ్‌బాల్, 24.రోయింగ్, 25.చదరంగం, 26.టేక్వాండో, 27.కేరమ్స్.

అథ్లెటిక్స్ ఈవెంట్స్, అంటే ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్ ఇవి:

